

# మరణ తరంగం

డా॥కె. బి.గోపాలమ్

గౌతమి మాత్రం పట్టు విడవకుండా తిరుగుతూనే ఉంది. చివరకొక పెద్ద మనిషి తారసపడ్డాడు. ఆయన్నీ మందువేయమని వేడుకుంది గౌతమి. జాలిగొన్న ఆ పెద్దమనిషి “అమ్మా! నేనే మందూ మాకూ ఎరుగను. అయినా నీ బిడ్డకు మందు వేయగల వైద్యుణ్ణి మాత్రం ఎరుగుదును” అన్నాడు.

కేశగౌతమి “ఎవరాయన?” “ఎక్కడుంటాడు?” లాంటి ప్రశ్నలు కురిపించింది. “శాక్యముని అంటే బుద్ధుడు. ఆయన ఒక్కడే నీ బాధను తీర్చగలవాడు. ఆయన దగ్గరకు వెళ్ళు” అన్నాడు పెద్దమనిషి. తన దారిన తాను వెళ్ళిపోయాడు.

కేశగౌతమి బుద్ధుని జాడ తెలుసుకుని వెళ్ళింది.

బాలుడి శరీరాన్ని ఆయన పాదాల వద్ద ఉంచి పలురీతుల విలపించింది. “స్వామీ! నా బిడ్డను కాపాడగలవాడవు నీవు ఒక్కడివే నన్నారు! దయచేసి నా బాబుకి నీ చేతితో మందు వేయి” అని వేడుకుంది.

“అలాగే తల్లీ! అయితే ఒక పిడికెడు ఆవాలు కావాలి” అన్నాడు బుద్ధుడు. “అంతేనా?” అని సంతోషంతో ఒక్కసారి గెంతి “ఇప్పుడే తెస్తానుండండి!” అని బయలుదేరబోయింది గౌతమి. “ఆగుతల్లీ! ఒక్క షరతు! నీవు ఆవాలు ఏ యింట్లో నుంచి తేదలచుకున్నావో  లేకపోతే తేగలవో ఆ యింట్లో మరణం సంభవించి ఉండకూడదు” అన్నాడు బుద్ధుడు.

సగం ఆశలుడిగినా ఆశనే ఆసరాగా చేసుకుని యింటింటికి వెళ్ళింది గౌతమి.

ఆమె అడిగిందే తడవుగా “ఒక పిడికెడు ఆవాలు ఒక భాగ్యమా? ఇదుగో తల్లీ!” అని ఇవ్వడానికి వస్తారు గృహస్తులు. గౌతమి ఇంకో ప్రశ్న అడుగుతుంది. “ఈ ఇంట్లో అంటే మీ కుటుంబంలో ఒక కొడుకుగానీ, కూతురుగానీ, ఒక తల్లిగానీ, తండ్రిగానీ, ఇంకో బంధువుగానీ మరణించారా?” “అయ్యో! ఎందుకడుగుతావు తల్లీ! ఉన్నవాళ్ళు తక్కువ. పోయినవాళ్ళు ఎక్కువ. మా బాధలను ఏమడుగుతావు!” అంటారు గృహస్థులు. ఆ యిల్లు దాటిపోతుంది గౌతమి ఆవాలు తీసుకోకుండానే. అలా గౌతమి ఊరంతా తిరిగినా ఇంకా వట్టిచేతులే మిగిలాయి. మరణం సందర్శించని ఇల్లే లేదా ఈ ఊళ్ళో అని ఆలోచిస్తూ విసిగి వేసారి గౌతమి దారి పక్కన ఒక చెట్టుకింద కూలబడింది.

దీపాలు వెలుగుతున్నాయి దివ్యంగానూ, కొంత రాత్రి తర్వాత ఒక్కొక్క దీపమే ఆరిపోవడం మొదలయింది. అక్కడో యిక్కడో ఒక చిన్న దీపం మాత్రమే మినుకుమినుకుమంటున్నది. రాత్రి గడుస్తూనే ఉన్నది. చీకటి నలువేపులా రాజ్యం

# మరణ తరంగం

(కథానికా సంకలనం)

సంకలనకర్త

**డా॥ కె.బి.గోపాలమ్**

**శ్రీ వేదగిరి కమ్యూనికేషన్స్**

బ్లాక్–6, ఫ్లాట్–10, హెచ్.ఐ.జి–1

బాగ్‌లింగంపల్లి, హైదరాబాద్–500 044.

సెల్: 9391343916

**MARANATARANGAM -** Compilation by

**Dr. K.B.Gopalam**

| | | |
|---|---|---|
| First Edition | : | October 2014 |
| Price | : | Rs. **100/-** |
| Published by | : | **Sri Vedagiri Communications**<br>HIG - I, Block-6, Flat 10<br>Baghlingampally<br>Hyderabad-44<br>Cell : 9391343916 |
| Copies available at | : | **Available in all leading Book shops** |
| DTP | : | **Manu Graphics**<br>Chikkadpally<br>Hyderabad - 500 020<br>Cell: 93 93 83 40 50 |
| Printed at | : | **Venu Graphics**<br>Nallakunta<br>Hyderabad - 500 044 |

# ఒక అందమయిన అంతం

ఏకకణ జీవులు, ఒకటి రెండవుతాయి. రెండు నాలుగవుతాయి. అట్లా పెరుగుతూ పోతుంటాయి. వాటికి చావులేదు.

శరీరంలో అంగాల వ్యవస్థ మొదలవుతుంది. అక్కడే చావూ మొదలవుతుంది. తాము తినాలి, బతకాలి, కొనసాగాలి. తన జాతిని తిన్నా ఫరవాలేదు. బతకాలి ఇంకొకరిని చంపినా సరే తాము బతకాలి.

మనిషికి అనవసరంగా, ఆలోచన ఉంది. మిగతావాళ్ళను చంపడానికి, తాను బతకడానికీ ఈ ఆలోచన ఎంత సహాయం చేస్తుందో? ఆ మిగతా వాళ్ళు తనను చంపితే? అమ్మో! ఇంకేమయినా ఉందా? మనం లేకున్నా తర్వాత ఈ ప్రసంగం ఉంటేనేం? పోతేనేం?

అందరూ చావచ్చు. మనం చావకూడదు. మన అమ్మానాన్న అసలే చావగూడదు!

మనం పుట్టిన మరుక్షణం నుంచే చావు మొదలవుతుంది. ఈ సంగతి ఎవరికీ నచ్చదు. ఎవరికీ అర్థం కాదు. మనిసి బతుకు కథకు, చావు ఒక అందమయిన అంతం. వద్దంటే అది ఆగదు! ఎప్పుడొస్తుందో తెలియదు. కనుకనే చావంటే అదొక అర్థంగాని విషయం!

మరణం మనిషిని రకరకాలుగా తాకుతుంది. బుజ్జగిస్తుంది. బాధపెడుతుంది. బాధ నుండి విముక్తి వస్తుంది. కావలసిందల్లా మనం మరణం గురించి అర్థం చేసుకోవడమే!

మరణం మొదట్లో అర్థం కాదు. మూడేళ్ళ వయసులో అప్పన్న 'పల్లెవాగు రైలు ప్రమాదం చూశాను. అక్కడ కొంతమందిని వరుసగా పడుకోబెట్టారు. వాళ్ళకేమయింది?' అని అడిగినట్లున్నాను! 'వారంతా చనిపోయారు' అని నాన్న జవాబు. నాకు అర్థం కాలేదు.

ఆ తరువాత కొన్ని దినాలకే తాతయ్య పోయారు. నాకది చూచాయగా గుర్తుంది. కానీ అర్థం కాలేదు. ఒక వ్యక్తి అనారోగ్యం మొదలు ఎన్నో సమస్యలతో సతమతమవుతున్నాడు. ఆయన పోయాడు. 'అది మంచిదే గదా!' అనిపించింది. అదే మాట అన్నట్లున్నాను. అందరూ ఆశ్చర్యపోయారు. ఇటువంటివి మరెన్నో జరిగాయి. వివరాలు అవసరం లేదు.

నాకు మరణమంటే గౌరవంతప్ప, భయంలేదు. ఈ సంగతి బాగా మనసునకు ఎక్కింది.

కథలు రాయను అనుకుంటున్న రోజుల్లో వేదగిరి రాంబాబు గారి ప్రోత్సాహంతో అనువాద కథలు స్వాతి మాసపత్రికలో పదినెలల పాటు వచ్చాయి. బుర్ర నిండా మరణమే! మరెన్నో కథలున్నా, వరుసను ఆపాలనిపించింది.

తరువాత కూడా మరణం గురించి చదవడం, ఆలోచన రావడం ఆగలేదు. సంకలనంలోని చివరి కథలు అందుకు ఉదాహరణలు. వాటికి ముందు వ్యాఖ్యానాలు లేవు. ప్రీతీష్‌నంది కథలో మరణం కనిపించదు. కానీ కథ మరణం గురించే.

ఇన్నాళ్ళ తరువాత రాంబాబు గారి సంకల్పంగానే –ఈ కథలు సంకలనంగా వస్తున్నాయి. మరణాన్ని గౌరవించిన రచయితలలో పాలగుమ్మి పద్మరాజుగారి తరువాతే ఎవరయినా! వారి శతజయంతి సందర్భంగా, ఈ అక్షరనివాళి–నాకు కలిగిన గొప్ప గౌరవం!

మనిషికి మరణం లేదు. గొప్ప మనిషికి మరణం అసలే లేదు. గొప్ప భావానికి మరణమనే ప్రశ్నే లేదు.

మరణం అంతం కాదు. అది అందమయిన ప్రారంభం!

**–కె.బి.గోపాలమ్**

# విషయ సూచిక


| | | |
|---|---|---|
| 1. | ఆమోదం | 7 |
| 2. | మృత్యువంటే? | 8 |
| 3. | అందరూ సమానులే | 11 |
| 4. | ఉదయం | 13 |
| 5. | మనిషి మరణాన్ని కోరుకున్నాడు | 17 |
| 6. | పిచ్చివాళ్ళ స్వర్గం | 19 |
| 7. | మృత్యుభోజనాలు | 23 |
| 8. | యుద్ధం | 28 |
| 9. | ప్రియురాలి కోసం | 33 |
| 10. | దేశభక్తి | 37 |
| 12. | మహాత్మ్యం | 45 |
| 13. | గొడ్డలివేటు– మతియాస్ నెస్పోలో | 46 |
| 14. | కూలిపని | 53 |
| 15. | అర్జున్ తిరిగి రాలేదు | 55 |
| 16. | ఒక్క క్షణం ... | 61 |

**పాలగుమ్మి పద్మరాజుగారి కథానికలు**

| | | |
|---|---|---|
| 17. | బాల్యం | 63 |
| 18. | వియ్యన్న తాత మరణం | 69 |
| 19. | గాలివాన | 77 |
| 20. | Cyclone | 72 |

# ఆమోదం

**పో**యినవాళ్లు పోతే మిగిలినవాళ్ళకే దుఃఖం. మిగిలినవారికి ఇది ఒకరకంగా దుఃఖించడానికి కారణమయితే, సంతోషించడానికి కూడా ఇదే కారణమంటుందిట ఓ సిద్ధాంతం. తమవాళ్ళు పోతే ఆ బాధకు గురికానవసరం లేకుండా, పోయినవాళ్ళు సుఖపడ్డారని భావం. మనవారికి అలాంటి అవకాశం దొరకడం మనకు సంతోషకరమే గదా.

టావో పండితుడు ఒకాయన గురించి కథ ఒకటి చెబుతారు. ఆయన గారి భార్య పోయింది. బంధువులు, మిత్రులూ సంతాపం తెలియజేయడానికి వచ్చారు. పండితుడు మాత్రం హాయిగా పాడుతూ మద్దెల వాయిస్తున్నాడట.

"ఏమిటిది? ఇన్ని సంవత్సరాలు నీతో బతికిన నీ భార్య పోతే, నీవు సంతోషంగా పాడుతున్నావేమిటి?" అడిగారు బంధువులు. దానికాయన గారి జవాబు "నాకు భార్యంటే అమితమైన ప్రేమ. తను పోతే ముందు నాకు బాధే కలిగింది. కానీ ఆలోచించిన మీదట జీవితమంటే ఇంతేననిపించింది. అయితే తన కంటే ముందు నేనే పోతే ఏమయ్యుండేది. ఆవిడకు దుఃఖం.మళ్ళీ పెళ్ళి. ఏమో ఎలాంటి వాడు దొరుకుతాడో? నా పిల్లల గతి ఏయమ్యుండేదో?"

"కన్నీళ్ళు జీవితగతులను మార్చలేవు. ఇప్పుడు నా భార్య ప్రశాంతంగా ఉంది. నేను ఏడిచి పెడబొబ్బలు పెట్టి అల్లరిచేయడం భావ్యం కాదు. నేనే గనుక అలా చేస్తే నాకు జీవితం గురించి మరణం గురించి అర్థం కానట్లే గదా!"

*(స్వాతి మాసపత్రికలో ప్రచురితం)*

# మృత్యువంటే?

**“జా**తస్యహిధ్రువం మృత్యుః”- పుట్టిన వానికి మరణం తప్పదు. బాగానే ఉంది. అందరికీ తెలిసిన విషయమే. “ధృవం జన్మ మృతస్యచ” - చచ్చినవాడు చచ్చినట్లు తిరిగి పుడతాడు. నమ్మకమేనా? అయినా తిరిగి పుడతావులేవోయ్! అని భరోసా ఇచ్చినా చావడానికి సిద్ధంగా ఉన్న వాళ్ళు ఎవరయినా ఉన్నారా? ఓసారి వెన్ను తట్టి మిమ్మల్ని మీరే ప్రశ్నించుకోండి.

అసలు చావును గురించి మాట్లాడడానికి ఇష్టపడరు చాలామంది.

తానున్న సమాజం, తన పరిస్థితి మొదలయిన ఎన్నో విషయాల వల్ల చావుపట్ల మనిషి అవగాహన మారుతూ వుంటుంది. కవులూ, రచయితలూ ఎందరెందరో తమ రచనల్లో మరణాన్ని అందంగా, ఆశ్చర్యకరంగా, అసహ్యంగా, ఆకర్షణీయంగా రకరకాలుగా వర్ణించారు. ఎవరెవరు ఎన్నిరకాలుగా నిర్వచించినా, భావించినా, అర్థం చేసుకున్నా మరణం మాత్రం అతి సహజమయిన విషయం. ఎవరూ మృత్యువు బారినుండి తప్పించుకోలేరు. ఇది ఒక విచిత్రమయిన పరిస్థితిని కల్పిస్తుంది.

నూటికి నూరుపాళ్ళు నిజమని తెలిసినా నమ్మకూడదనిపిస్తుంది. ప్రపంచవ్యాప్తంగా ఈ విషయం గురించి బోలెడంత సాహిత్యం దొరుకుతుంది. **బుద్ధుడి గురించి ఒక కథ** ప్రచారంలో ఉంది. మృత్యువునెలాగూ తప్పించుకోలేరు గనుక పోయిన వాళ్ళ కోసం దుఃఖించడం వ్యర్థం అన్న భావనను ఈ కథ ద్వారా చాలా బాగా చెప్పారు. కథ ఏమిటంటే -

### దుఃఖం

కేశగౌతమికి ఒక్కడే కొడుకు. అల్లారుముద్దుగా పెంచుకుంటున్న ఆ కొడుకు మరణించాడు. మరణంతో రాజీపడలేని ఆ తల్లిమనసులో ఆశ మాత్రం చావలేదు. పిల్లవాని శవాన్ని భుజాన వేసుకుని ఇంటింటికి వెళ్ళి “మందువేయమ”ని అడుక్కుంది. “పాపం పిచ్చిది” అనుకున్నారు ప్రజలు. ఇంతకన్నా ఇంకేమీ చేయలేదు గనుక.

చేయడం మొదలుపెట్టింది. గౌతమి మనసులో మాత్రం చీకటి విచ్చుకుంది. "నా కెంతటి స్వార్థం? దుఃఖం మనిషి జ్ఞానాన్ని నాశనం చేస్తుంది కాబోలు! మరణం వల్ల నష్టపోయింది నేనొక్కర్తినేనా?" అనుకున్నది గౌతమి.

ప్రేమవల్ల పుట్టిన స్వార్థాన్ని వదిలి గౌతమి కొడుకు శరీరాన్ని అడవిలో ఖననం చేసింది. బుద్ధభగవానుని చెంత చేరి బౌద్ధధర్మాన్ని శరణుజొచ్చింది. తన బాధలను మరచిపోయింది.

"మానవజన్మ బాధలమయమే గాక చాలా చిన్నది కూడా. మరణాన్ని తప్పించుకునే మార్గమే లేదు. ఈ జీవిత పద్ధతే అంత" అన్నాడు బుద్ధుడు. "పండిన పండు రాలిపోయే భయమున్నట్లే ప్రతి మనిషికీ ప్రతి జీవికీ మరణభయం" అన్నాడాయన.

"పిన్నవారూ, పెద్దవారూ, అజ్ఞులూ, విజ్ఞులూ, మరణానికి అందరూ సమానులే. తండ్రి కొడుకును కాపాడలేదు. తల్లి కూతురిని కాపాడలేదు. ఎవరూ ఎవరినీ కాపాడలేరు. అందుకని శాంతి కోరుకున్న వారు మరణం వల్ల కలిగే దుఃఖాన్ని త్యజించాలి!" అని బోధించాడు బుద్ధుడు.

*(స్వాతి మాసపత్రికలో)*

# అందరూ సమానులే

ప్రపంచ సాహిత్యంలో మృత్యువును గురించి చక్కగా, చిక్కగా వర్ణించిన కథలెన్నో ఉన్నాయి. సుఖంగా బతుకుతున్న వాడికి మరణం శత్రువు. జీవితాంతం కష్టాలపాలయిన వాడు చావును మరో తీరుగా చూస్తాడు. మరణం దృష్టిలో మాత్రం అందరూ సమానమే. తన సమదృష్టి వల్ల మరణం కటికదరిద్రుడినీ, కోటీశ్వరుడినీ ఒకే స్థాయిలోకి చేరుస్తుంది. **ఆరోరా సెరోవైట్లీ** సేకరించిన జానపద గాథ, ఈ సత్యాన్ని ఎంత అందంగా అందిస్తుందో. కథ ఏమిటంటే–

అనగనగా ఒక ముసలాడు. ఆకలితో నకనకలాడుతున్నాడు. అందుకనే ఒక కోడిని దొంగిలించుకొచ్చాడు. రహస్యంగా ఇంటికి వచ్చి కోడిని కాల్చుకుంటున్నాడు. ఇంతలో ఎవరో ఇంటి తలుపు తట్టారు.

తన దొంగతనం బయటపడిపోయిందేమోనని భయపడి పోయాడు ముసలతను. అందుకనే తలుపు తీయకుండా కూచున్నాడు. వచ్చినతనెవరో తలుపు దబదబా కొడుతూనే ఉన్నాడు. “ఎవరు వచ్చింది? ఏం కావాలి?” విసిగివేసారి, కూచున్న చోటునుంచే కేకవేశాడు ముసలాయన. “నేను దేవుడిని. చాలా ఆకలిగా ఉంది. తినడానికి ఏమయినా కావాలి!” జవాబు వచ్చింది.

“అయ్యో! నా దగ్గర నీకు పెట్టడానికి ఏమీ లేదు!” అన్నాడు వృద్ధుడు.

“అబద్ధాలాడుతున్నావు. వాసన ఇక్కడి దాకా వస్తున్నది! నాకు తిండిపెడితే నీకు కోరిన వరాలిస్తాను!” అన్నాడు దేవుడు.

“నాకే వరమూ అక్కరలేదు. వెళ్ళు” అన్నాడు ముసలతను.

“సరే! నాకెందుకుతిండి పెట్టగూడదనుకున్నావ్?” ప్రశ్నించాడుదేవుడు.

“నువ్వు నన్ను బీదవాడిని చేశావు. ఇంకొకరిని ధనవంతుడిని చేశావు. నీకు పక్షపాతం ఎక్కువ! అందరినీ సమానంగా చూడలేని వారికి నేను తిండిపెట్టను! అది నా నియమం!” జవాబిచ్చాడు ముసలతను.

“నీవన్నది అక్షరాలా నిజం!” దేవుడు వెళ్ళిపోయాడు.

కాసేపు తర్వాత మళ్ళీ తలుపు తట్టిన చప్పుడు. ఈసారి వచ్చింది పవిత్రమాత.

"ఎవరదీ?" అన్నాడు వృద్ధుడు.

"నేను దైవమాతను. నాకు తినడానికి ఏమైనా కావాలి" జవాబు.

"నేను నీకేమీ యివ్వదలచుకోలేదు. వెళ్ళు తల్లీ!" అన్నాడతను.

"ఎందుకు?" ప్రశ్నించిందామె.

"నీవూ ఆ దేవుడిలాంటి దానివే! సమానదృష్టి లేనిదానివి!"

జవాబు విన్న దైవమాత మారు మాటాడకుండా వెళ్ళిపోయింది.

ఈలోగా వంట పూర్తయింది. ముసలాయన తినడానికి సిద్ధంగా కూచున్నాడు.

మళ్ళీతలుపు తట్టిన చప్పుడు. "ఈసారి ఎవరయి ఉంటారో?" అనుకున్నాడు వృద్ధుడు. తలుపు దగ్గర నిలుచుంది మృత్యదేవత.

"కోడివాసన భలేగా వస్తోంది! నీక్కాస్త సాయం చేద్దామని వచ్చాను!"

"ఓహ్! నువ్వా! లోపలికి రా. అన్నట్లు నీ దృష్టిలో అందరూ సమానులే గదా!" అన్నాడు వృద్ధుడు.

"అవును. నా కెవరిపట్లా అభిమానం లేదు. దరిద్రుడూ, ధనవంతుడూ, పిన్నవాడూ, పెద్దవాడూ, రోగిష్ఠీ; ఆరోగ్యవంతుడూ, నాకందరూ ఒకేలా కనిపిస్తారు" అంది మృత్యువు.

"నాకు తెలుసు. అందుకనే నిన్ను లోపలికి రమ్మన్నాను. రా! భోజనం చేద్దాం!" సంతోషంగా ఆహ్వానించాడు ముసలాయన.

వాళ్ళిద్దరూ కలిసి హాయిగా విందారగించారు.

*(స్వాతి మాసపత్రికలో)*

**End of Preview.**

**Rest of the book can be read @**

http://kinige.com/book/Marana+Tarangam

* * *